ఇందిరా భవన్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి
యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని కడప ఇందిరా భవన్లో ఆదివారం కాంగ్రె స్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో యువత రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం రాజీవ్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ పరిపాలన చేస్తున్నారన్నారు. జాతి నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత నివ్వటం ఓటు కనిష్ట వయోపరిమితిని 18 ఏళ్లకు రాజీవ్ గాంధీ తగ్గించగా ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం రాజీవ్ పరితపించగా జగన్ ప్రభుత్వం సర్పంచులకు విధులు, నిధులు, అధికారాలు ఇవ్వకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో కృషిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి భోగాపార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి జకరయ్య, సత్తార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి యూత్ కాంగ్రెస్ పొద్దుటూరు అధ్యక్షుడు వంశీ యాదవ్, నాయకులు, ప్రసాద్ గౌడ్, చార్లెస్ కోపరి శ్రీనివాసులు, పి కృష్ణవేణి, చక్రవర్తి, ప్రభు కుమార్, ఓబులేసు, రాజకుమార్, నరసింహారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయం

విశాలాంధ్ర- పులివెందుల: పాలీసెట్ విద్యా ర్థులకు స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో విశిష్ట సేవలందించిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కృషి అబినందనీయమని వైసీపీ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిషేక్‌రెడ్డి కొనియాడారు. ఈ ఏడాది నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్షలల్లో స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు పాలిసెట్‌లో అత్యంత ప్రతిభ సాధించిన విద్యార్థులను ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోటూరు చిన్నప్పలు ఉచిత ఉపాధ్యాయ బృందం సభ్యులను అభినందించారు. అనంతరం వారిని దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పేద విద్యార్థులకు అండగా ఉంటూ పాలిసెట్, ఏపీఆర్జేసీ వంటి ప్రవేశపరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ర్యాంక్‌ల వివరాలను రాజు వెల్లడించారు. గాయత్రి 114మార్కులతో 178వ ర్యాంక్‌తో ప్రథమస్థానం, గీతిక 97మార్కులతో 1129వ ర్యాంక్, తెంపెర సాయి ధీరజ్ 96మార్కులతో 1365వ ర్యాంక్‌లు సాధించారు. వీరితో పాటు మరో 25మంది 20వేల లోపు ర్యాంకులు సాధించిన వారిలో ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, సభ్యులు చాంద్‌బాషా, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం మెగా క్రికెట్‌టోర్నీ ప్రారంభమైంది. వెంకటా పురానికి చెందిన ఆలమూరు సంజీవకుమారనాయుడు జ్ఞాపకార్థం అలమూరు విజయనాయుడు ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. పోటీలో విజేతలకు మొదటి బహుమతి రూ.40116లు, ద్వితీయ బహుమతి రూ.20116లు, తృతీయ బహుమతి రూ.10116లు చొప్పున అందజేస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా వెల్లడించారు. 14వ వార్డు కౌన్సిలరు ఆలమూరు విజయకుమార్ నాయుడు, రమేష్‌నాయు డుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు రసవత్తరాన్ని తలపించాయి.

హెచ్‌ఐవి బాధితులకు సంఘీభావంగా ర్యాలీ



విశాలాంధ్ర-పులివెందుల: పులివెం దుల పట్టణంలో సీడీఎస్ ఆధ్వర్యం లో హెచ్ ఐవి బాధితుల కు సంఘీభావంగా ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సీడీఎస్ యేసురత్నం జెండా ఊపి ప్రారంభించిన ర్యాలీ స్థానిక నాలుగురోడ్ల కూడలి వరకు సాగింది. హెచ్‌ఐవితో మరణించిన కుటుంబాలకు, జీవిస్తున్న వారికి సంఘీభావంగా ర్యాలీని నిర్వహించామని సీడీఎస్ సిబ్బంది తెలిపారు.

మరిన్ని సేవలతో మంచిపేరు నిలుపుకుందాం

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆపదలో ఉన్నవారికి సేవలందించడంలో మనకున్న మంచి పేరును నిలుపుకునేందుకు కృషిచేద్దామని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నప రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని గ్రాండ్ ఇన్ హెటల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆపన్నులను సమయానికి ఆదుకోవడంలో లయన్స్‌కు మంచిపేరు ఉందని మరింత సేవాదృక్పథంతో సేవా నిరతిగల మరికొందరు మానవతావాదులను కలుపుకొని సేవలందించడంలో మిగతా సేవాసంస్థలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. క్లబ్ జిల్లా అధ్యక్షులు డా. ఆర్. రంగనాథ రెడ్డి మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ఇంతవరకు వినూత్నమైన సేవా కార్యక్రమాలను నిర్వహించామని, ప్రకృతి విలయాలు సంభవించినప్పుడు జిల్లా అధికారుల సూచనల మేరకు అవసరమైన ప్రాంతాలలో వెంటనే సేవలందించగలిగామని సోదాహరణంగా వివరించారు. కార్యదర్శి వి. గౌరీ శంకర్ ప్రస్తుత సభ్యుల సంఖ్య, చేయదలచుకున్న సేవా కార్యక్రమాల గురించి నివేదిక చదివి వినిపించారు. సేవానిరతిగల నూతన సభ్యులను చేర్పించాలని సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సూచనలు, సలహాలు అందజేశారు. నిర్వాహకులు నూతన సభ్యులకు సంస్థ కేంద్ర కార్యాలయం పంపిన సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలను వారికి అందజేశారు. సంస్థ ముద్రగల బ్యాడ్జీలను అందజేసి ప్రతి కార్యక్రమానికి వాటిని ధరించి రావాలని కోరారు.

నాడు చింతామణి - నేడు దేవనర్తకీ
భక్త చింతామణి తారాగణం పేర్లు మార్పు

విశాలాంధ్ర-పులివెందుల: సాంఘిక నాటకంలో ప్రేక్షకుల ఆదరణ పొందిన నాడు చింతామణి పాత్రకు నేడు దేవనర్తకీగా దేవదాసిగా పేర్లు మార్పుచేశారు. ఆర్యవైశ్యుల అభ్యర్థన మేరకు భక్త చింతామణి నాటకాన్ని గతేడాది జనవరిలో ప్రభుత్వం నిషేదించింది. అయితే నాటకాన్ని కొనసాగించాలంటూ రంగస్థల కళాకారులు పట్టుపట్టారు. ప్రస్తుతం ఈ అంశం కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న నేపధ్యంలో భక్త చింతామణి తారగణంలో పేర్లు మార్పు చేశారు. ఇందులో బింగల్వమంగళమూర్తి పేరు లీలాసఖుడు, శ్రీహరి పేరు కనకం, సుబ్బిశెట్టి పేరు సుబ్బారావు, బుల్లెబ్బాయి, పూలరంగడుగా పేర్లు మార్చుకుని చింతామణి నాటకాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఇవే పేర్లతో కళాకారులు నాటకాలకు శ్రీకారం చుట్టారు. భారతదేశం ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు మన జీవన విధానాన్ని తెలిజేస్తున్నాయి. పురాంగతమైన ఎన్నో కథలు, గాధలు, యక్షగానాలుగా హరికథలుగా, నాటకాలుగా మలిచారు. సంగీత సాహిత్య సౌరభమైన దృశ్యకావ్యంగా చెప్పబడే పద్యనాటకం ఎప్పటి నుంచో నేటి వరకు ప్రజాదరణ పొందుతూనే ఉంది. ఇలాంటి నాటక కళారంగంలో ప్రావీణ్యం సంపాదించిన కళాకారులెందరో అవార్డులు, రివార్డులు పొందారు. ఇటువంటి నాటకాలల్లో భక్త చింతామణి ఒకటి. 1920దశకంలో కాళ్లకూరు నారాయణరావు అను కవి భక్త చింతామణి నాటకం రాశారు. అప్పటి సామాజిక దృక్పతంలో రాసిన చింతామణి నాటకాన్ని ఆర్యవైశ్యుల అభ్యర్థన మేరకు గత ఏడాది జనవరి17వ తేదీన ప్రభుత్వం నిషేదించింది. ఆస్తులు, అంతస్తులు కలిగిన ధనికులు, సంపన్నవర్గాలు వేశ్యవృత్తి మోములో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దం టూ కథ నడుస్తుంది. ఇందులో బిల్వమంగళమూర్తి ఆయన భార్య రాధ, భవానిశంకరం ఆయన భార్యశారద, సుబ్బిశెట్టి, శ్రీహరి ఈమె కుమార్తె చింతామణి. పెంపుడు కూతురు చిత్ర,అలాగే పౌరోహితుడు, దామోదరం తదితర పాత్రలు ఉంటాయి. ఇందులో సుబ్బిశెట్టి పాత్ర ఆర్యవైశ్యులను కించరచే విధంగా ఉందంటూ గతంలో ఆరోపణలు వెలిశాయి. కానీ వాస్తవానికి నాటకంలో అయితే సుబ్బిశెట్టిని కించపరచే విధంగా కవి నారాయణరావు కథ రాయలేదని రంగస్థల కళాకారులు చెబుతున్నారు. కేవలం హాస్యం కోసం సుబ్బిశెట్టి పాత్రలో కొన్ని బూతులు జోడించారని కళాకారులు వాదిస్తున్నారు. అంతమాత్రాన మొత్తం నాటకాన్ని నిషేదించడం అన్యాయమంటూ సీనియర్ కళాకారులు గళంవిప్పారు. ఈ విషయమై కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాత్రదారుల పేర్లు మార్చుకుని చింతామణి నాటక ప్రదర్శనలు ఇస్తున్నారు. కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని కళాకారులు ఆశాభావం వ్యక్తంచేశారు.

దీప బ్లడ్ బ్యాంకులో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని దీపా బ్లడ్ బ్యాంకులో హెల్పింగ్ హాండ్ వ్యవస్థాపకుడు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా సీనియర్ వైసీపీ నాయకులు పారిశ్రామికవేత్త శ్రీనివాసులు రెడ్డి (కోడిశీన) హాజరయ్యారు. ఆయన మాట్లాడు తూ... డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ని యువకు లు మరియు ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వేసవి కాలాన్ని సైతం లెక్కచేయ కుండా అత్యవసర సమయంలో ప్రజలకు రక్త కొరత ఉండకూడదన్న ఆలోచ నలతో 59 మంది దీప బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం అభినంద నీయం. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండుసార్లు అయినా తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంకులకు దానం చేస్తే ఎంతో మంది క్షతగాత్రులకు, ఆపదలో ఉన్న రోగులకు ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేయడం వల్ల వ్యక్తుల ఆరోగ్యం సక్రమంగా ఉండడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడంలో అపోహలు మాని ప్రాణ హానిలో ఉన్న రోగులకు సహాయం చేసే వారవుతారని పేర్కొన్నారు. వేసవికాలంలో రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని సూచించారు. ఈ కార్యక్రమములో సుబ్బారెడ్డి, రెడ్డయ్య యాదవ్ , హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ రక్త ధాతలు అర్షద్, షహీల్, మహమ్మద్, సుఫియాన్ సమీర్, అబుజార్, నవాజ్ ,మహమ్మద్ సుబహాన్,ఆసిఫ్, ఫిరూజ్, జబివుల్లా, షాబుద్దీన్,షారుఖ్ ఖాన్, ఉమర్, నూర్, బ్లడ్ నిధి సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : హెచ్ఐవీ ఎయిడ్స్‌పై సమాజాన్ని చైతన్య పరచేందుకు కొవ్వుత్తులు వెలిగించుకొని నిశ్శబ్ద ర్యాలీని ఆదివారం నిర్వహిం చారు. పోరుమా మిళ్ల సీహెచ్‌సీ నందు సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. నాగేం ద్ర ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. సూపరింటెం డెంట్ డాక్టర్ ఎన్.నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్‌కు మందు లేదని నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఎయిడ్స్ రహిత సమాజంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి, అకౌంటెంట్ అఫ్రోజ్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీవాణి, డి.సుధాకర్, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ ఖాదర్‌బాష, చంద్ర, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో నల్లారి

విశాలాంధ్ర -పీలేరు : పీలేరు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,అబిమానులు ఏ కార్యక్రమం చేపట్టిన క్రమం తప్పకుండా ప్రతి కార్యక్రమానికి హాజరౌతూ అందరిపై అభిమానంతో ఆత్మీయంగా అందరినీ పేరుపేరునా పలకరించడం ఆనవాయి తీగా మారింది. తమ కార్యకర్తలు, అభిమానులకు ఏ సమస్య వచ్చినా సాను కూలంగా స్పందిస్తూ సమస్యకు పరిష్కార మార్గం చూపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా గతవారం రోజులుగా రాబోయే ఎన్నికల్లో తమగెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ జోష్ నింపుతున్నారు. లికార్యకర్తల కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరౌతున్న టీడీపీ జాతీయనేత నల్లారిఅన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,అబిమానులు ఏ కార్యక్రమం చేపట్టిన క్రమం తప్పకుండా ప్రతి కార్యక్రమానికి హాజరౌతూ అందరిపై అభిమానంతో ఆత్మీయంగా అందరినీ పేరుపేరునా పలకరించడం ఆనవాయితీగా మారింది. తమ కార్యకర్తలు, అభిమానులకు ఏ సమస్య వచ్చినా సానుకూలంగా స్పందిస్తూ సమస్యకు పరిష్కార మార్గం చూపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా గతవారం రోజులు గా రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ జోష్ నింపుతున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని వేమలూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పీలేటి నరసింహారెడ్డి కుమారుడు వివాహానికి మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ వారి తనయుడు రితీష్‌కుమార్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందును ఆరగించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి ఎంట ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, కొండూరు సర్పంచ్ సుధ, మద్దిగ పుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అమరనాధరెడ్డి, చెంచిరెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసైన్మెంట్ కమిటీ ముసుగులో సెటిల్మెంట్ కమిటీ

విశాలాంధ్ర-అట్లూరు : భూ రాబందులకు భూ ఏజెంట్లు తోడై అనుకున్నది అనుకున్నట్లుగా ఎకరాలకు ఎకరాల భూమి బినామీల పేర్లతో చోటామోటా రాజకీయ నాయకుల వశమయ్యే విధంగా పక్కా ప్లాన్ ప్రకారం అసైన్మెంట్ కమిటీ లబ్దిదారులను రూపొందించిన వైనం చోద్యం చూస్తూ పలుకుబడితో భూపట్టం కట్టిన రెవెన్యూ అధికారులు బద్వేలు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గమైన ఈ ప్రాంతంలో ఎస్సీలు రాజ్యాంగఫలాలు అనుభవించింది ఏమీ లేదు. అసైన్మెంట్ కమిటీ జరిపి పేదలకు న్యాయం చేస్తామన్న ప్రభుత్వం విధానాన్ని కొందరు స్థానిక చోటామోటా రాజకీయ నాయకులు మండల అధికారులు కలిసి పేదలకు భూమి దక్కకుండా వారి వారి బినామీల పేర్లతో ఎకరాలకు ఎకరాల భూమిని అసైన్మెంట్ కమిటీ ద్వారా పొంది భూస్వామ్యలు కావాలని ప్రకారం మండలంలో అమలు చేయుటకు రంగం సిద్ధం చేసి ముందుకు సాగే విధానం అనేక అనుమానాలకు తావిస్తున్నది. మామూలుగా అసైన్మెంట్ కమిటీ అంటే ఇతర పార్టీలకు ఇంటిమేషన్ ఇచ్చి స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీ జరపవలసి ఉంటుంది. అసైన్మెంట్ కమిటీకి సంబంధించిన పేర్ల జాబితాను అసైన్మెంట్ కమిటీ కంటే ముందు నోటీసు బోర్డు నందు వేసి అభ్యంతరాలు తెలపాలని అడగడం రెవెన్యూ ఆనవాయితీ. అలాగే అసైన్మెంట్ కమిటీ జరుగుతుందని పల్లె పల్లెనా దండోరా వేయించేటువంటి పద్ధతి కూడా ఉన్నది. ఇవేమీ లేకుండా రాత్రులకు రాత్రులే చోట మూటా రాజకీయ నాయకులు వీఆర్వోల మీద ఒత్తిడి తెచ్చి వారికి అనుకూలమైనటువంటి వ్యక్తులను బినామీలుగా పేర్లు జాబితాను తయారుచేసి బినామీల ద్వారా భూములు కాజేయాలని ఎత్తుగడకు రూపం ఇచ్చి మమ అని కార్యక్రమానికి తెర లేపడం ఒక అట్లూరు మండలంలో జరిగింది. కంచె చేను మేసే విధంగా అధికారులే ఈ రాజకీయ నాయకులు మాటలకు లోబడి పేదలకు దక్కాల్సిన భూమిని పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం చాలా దారుణమైన విషయం. ఉమ్మడి రాష్ట్రంలోనే దళితులు ఎక్కువగా ఉన్నటువంటి అట్లూరు మండలంలో దళితులకు భూములు లేకుండా చేసే ఒక కుట్ర జరుగుతుంది. ఈ తతంగమంతా చూస్తుంటే ఇప్పుడు జరిగేది అసైన్మెంట్ కమిటీ కాదు భూ సెటిల్మెంట్ అనే చందంగా తయారైందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే అట్లూరు మండలంలో వందల ఎకరాల భూమి బినామీల పేర్లతో రాజకీయ నాయకులు చేతిలో ఉంది. మరలా ఈ అసైన్మెంట్ కమిటీని అడ్డం పెట్టుకొని బినామీను సృష్టించుకుని బినామిల పేర్లతో అర్హుల జాబితా తయారు చేసుకుని ఎకరాలకు ఎకరాలు కాజేయాలనే ప్రయత్నం జరగడం రాజ్యాంగబద్ధ అనుసరణను హేళన చేసే విధంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఈ తతంగం అంతా తెలిసిన రెవెన్యూ డివిజనల్ స్థాయి అధికారి కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అంటే ఈ మొత్తం తతంగమంతా కూడా మండల అధికారులు బినామీలు చోటామోటా రాజకీయ నాయకులు కలిసి ఈ భూపందేరానికి నాంది పలికినట్లుగా డివిజనల్ స్థాయి అధికారులు వత్తాసు పలికినట్టుగా ఉందని ప్రజలు అనుకుంటున్నారు.

హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు:ఇటీవల పీలేరు లో జరిగిన పట్టపగలే అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంఘటనలో ఇద్దరు నిందితులు అరెస్ట్ చేశామని పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు డిఎస్ పి ఆధ్వర్యంలోఅరెస్ట్ అయిన వ్యక్తుల వివరాలను తెలుపుతున్నామని తెలిపారు.అరెస్ట్ అయిన వారిలోపీలేరు లోని బండ్ల వంకకు చెందిన కారం శెట్టి భరత్(24,), ఇతనితో పాటు కంప కుమార్(24), అరెస్ట్ చేశామని తెలిపారు.ఈ నెల 18న మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు పీలేరు లోని బాలాజీ టాకీసు రోడ్డు నెందు కాపురం ఉండు షేక్ మహమ్మద్ అలీ తన అన్న కూతురును సదరు ముద్దాయిలలో మొదటి ముద్దాయి అయిన భరత్ గత కొంతకాలముగా ప్రేమిస్తున్నాను అని ఆమె వెంట బడుతూ ఆమెను అతనిని ప్రేమించమని వేదిస్తూ ఉండినారని తెలిపారు.18న సదరు అమ్మాయి బెంగుళూరు నుండి బాలాజీ టాకీసు రోడ్డులోని తన ఇంటికి వచ్చినట్లు, సదరు విషయము తెలుసుకొని బెంగుళూరు నుండి 17 న రాత్రి పీలేరుకు వచ్చి ఆ మరుసటి దినము అనగా 18. వ తేది ఉదయము సదరు అమ్మాయి నివాసము ఉండు ప్రదేశంలో తన మోటార్ సైకిల్ తిరుగుతూ తనను ప్రేమించమని లేకుంటే ఆమెను ఆమె బంధువులను చంపుతానని బెదిరిస్తూ ఉండినట్లు తెలిపారు. అయితే , మధ్యాహ్నం సుమారు 3.గంటలకు అతను సదరు అమ్మాయికి ఫోన్ చేసి తనను ప్రేమించమని వేదిస్తూ ఉండగా అందుకు అప్పానా తల్లి అయిన షమీం తన ఎదిరింటి నందు కాపురం ఉండు తన సొంత మరిది అయిన మహమ్మద్ అలీకి ఫోన్ ఇవ్వగా అందుకు అతను సదరు భరత్ ను ఎందుకు పోసులో మా కూతురును వేదిస్తున్నావు అని అడగగా అందుకు అతను బెదిరించి, మీ ఇంటి వద్దకు వస్తాను, నీ అంతు చూస్తాను అని సాయంత్రము పీలేరు టౌన్ నందు గల చైనా బజారు ప్యాన్సి అంగడి నందు ఒక కూరగాయలు కత్తిని కొనుక్కొని, భరత్ అతని స్నేహితుడు కుమార్ ఇద్దరు అతని యొక్క యమహా %ఫ్జీ% మోటార్ సైకిల్ నెంబరు %ఖారా 55 హా%-0931 అను దానిలో సాయంత్రము సుమారు 4.30 %ాపీ% గంటలకు అమ్మాయి వాళ్ళ ఇంటి ముందుకు వెళ్లి భరత్ మహమ్మద్ అలీ తో నా ప్రేమ వ్యవహారములో నీవు ఎందుకు జోక్యం చేసుకొంటున్నావు నీవు ఎందుకు అమ్మాయికి సపోర్టుగా వస్తున్నావు అని తిడుతూ ఆవేశముతో తన వద్ద ఉండిన కత్తితో సదరు మహమ్మద్ అలీ: యొక్క కుడివైపు వీపు మీద బలంగా పొడిచి అతనికి రక్తగాయము కలిగించిగా అప్పుడు మహమ్మద్ అలీ రక్తపు మడుగులో స్పృహతప్పి పడిపోగా అప్పుడు అడ్డు వచ్చిన అతని భార్య మరియు అతని తండ్రి పై ఇటుక పిల్లతో దాడి చేసి అక్కడి నుండి కత్తితో పాటు మోటార్ సైకిల్ నందు భరత అతని స్నేహితుడు కుమార్ లు పారిపోయినారు. తరువాత. మహమ్మద్ అలిని చికిత్స నిమిత్తము పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయినాడు. తరువాత శనివారం మద్యాహ్నం సుమారు 5:00 గంటలకు సదరు ముద్దాయిలు అయిన భరత్ మరియు కుమార్ అనువారు పీలేరు లోని చిత్తూర్ రోడ్డులోని రిలయన్స్ పెట్రోలు బ్యాంకు ప్రక్కన నెట్టి బండకు పోవు కాలిబాట వద్ద ఉండగా వారిని అరెస్ట్ చేశామని తెలిపారు.పీలేరు అర్బన్ సీఐ . మోహన్ రెడ్డి, పీలేరు ఎస్ ఐ నరశింహుడు, పాల్గొన్నారని తెలిపారు.సదరు ముద్దాయిలను చాకచక్యంగా, త్వరగా అరెస్ట్ చేసినందులకు డి ఎస్ పీ మహబూబ్ బాష పీలేరు పోలీస్ సిబ్బంది ని అభినందించారు.

సీమ అస్తిత్వ ప్రస్థానమే 'సాధన'
పుస్తక పరిచయ సభలో రచయిత డా. శాంతి నారాయణ

విశాలాంధ్ర-కడప రూరల్: అస్తిత్వ సాధన కోసం జరిగిన, జరుగుతున్న సీమ ప్రస్థానం గురించి తెల్పేందుకే 'సాధన' నవల రాశానని ప్రముఖ కథా నవలా రచయిత డా. శాంతి నారాయణ అన్నారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు ఆధ్వర్యంలో ఆదివారం కడప నగరం సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆయన రచించిన 'సాధన' నవల పరిచయ సభలో ఆయన నవలా రచనకు స్ఫూర్తినిచ్చిన అంశాల గురించి మాట్లాడారు. 80 సంవత్సరాలుగా సీమకు అన్యాయం జరుగుతోందని, ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలు, భాష, ఆహారం, జీవన విధానాన్ని కోస్తావారు ఎద్దేవా చేస్తూనే ఉన్నారనీ, సినిమాల్లో మనలను హింసావాదులుగా చూపుతూనే ఉండడం అన్యాయమన్నారు. ఈ ప్రాంతం వారు గనుక డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి, నిబద్ధతగల వ్యక్తి గనుక ఎన్టీ రామారావు మాత్రమే సీమకు న్యాయం చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేశారన్నారు. ఈ వివక్షను నేటితరానికి కూడా తెల్పేందుకే 'సాధన' నవల రాశానని తెల్పారు.ముఖ్య అతిథి జిల్లా బి.సి. సంక్షేమ శాఖాధికారి డా. వల్లూరు బ్రహ్మయ్య 'సాధన' నవలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ ప్రభావంతో అభివృద్ధిని నేటితరం ఆర్థికంగానే చూస్తోందని, వీరికి తామేం కోల్పోతున్నామో తెలియకపోవడం బాధాకరమన్నారు. ఇలా అవగాహన లోపంతోనే ముఖ్యమైన అంశాలలో నేటి యువతలో వెనుకబాటుతనం కన్పిస్తోందన్నారు. ప్రజాశ్రేయస్సును కాంక్షించేదే నిజమైన సాహిత్యమని సభాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. 'సాధన' నవల ద్వారా రచయిత సార్థకత సాధించారన్నారు. ప్రధానవక్త డా. కె. నాగేశ్వరాచారి నవలను సమీక్షించి పరిచయం చేశారు. నిద్రాణంగా ఉన్న సమాజాన్ని జాగృతం చేయడంలో సాధన నవల ద్వారా రచయిత శాంతి నారాయణ కృతకృత్యుడయ్యారని, మన ప్రాంత అస్తిత్వంపై జరుగుతున్న దాడికి ఈ నవల గట్టి సమాధానమిస్తోందని తెలుగు నవలా రంగంలో ఈ నవల కొత్త ఒరవడిని సృష్టించిందనీ సీమకు ద్రోహం చేసిన వారి గురించి ఈ నవల వేలెత్తిచూపుతోందన్నారు. నేటి పరిస్థితుల్లో ఈ నవల అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. గౌరవ అతిథులు డా. వేంపల్లె షరీఫ్, ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నప రెడ్డి సాధన నవలా నిర్మాణంలో గల శ్రమను 80 సంవత్సరాల సీమ అస్తిత్వ సాధనా పోరాటాన్ని ఈ నవల ప్రతిబింబిస్తోందనీ, అడుగడుగునా అన్యాయానికి గురవుతున్న సీమ వ్యధను ఈ నవల తెల్పుతోందన్నారు. డా. జి.వి. సాయి ప్రసాద్ సీమ పట్ల జరుగుతున్న వివక్షను కళాశాల స్థాయి విద్యార్థులకు వివరించి ఉద్యమంలో వారిని భాగస్వాములను చేయాలన్నారు. నిర్వాహకులు ఈ సందర్భంగా రచయితను, అతిథులను ఘనంగా సత్కరించారు.

వైఎస్ అవినాష్‌రెడ్డి తల్లి ఆరోగ్యంపై పరామర్శ

విశాలాంధ్ర-బద్వేల్ : కడప ఎంపీ అవినాష్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మీ గుండెసంబంధిత వ్యాధితో బాధపడుతూ కర్నూలు విశ్వభారతి హాస్పిటల్‌లో వైద్యం నిర్వహిస్తు న్నారు. తల్లి వెంటే ఎంపీ అవినాష్‌రెడ్డి ఉంటూ ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫారెస్టు డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, మండల వైసీపీ నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్యలు కడప ఎంపీ అవినాష్‌రెడ్డితో ఆసుపత్రిలో పరామర్శించినట్లు పేర్కొన్నారు.

అడ్మిషన్ల పేరుతో ప్రయివేట్ టీచర్, లెక్చరర్లపై ఒత్తిడి చేయడం తగదు



విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రయివేట్ టీచర్లు, లెక్చరర్లను అడ్మిషన్స్ పేరుతో టార్గెట్లు ఇస్తూ ఒత్తిడికి గురిచేయడం తగదని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. దస్తగిరి, నగర కన్వీనర్ మైనుద్దీన్ అన్నారు. ఆదివారం కడప లోని ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వున్నా ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్, కాలేజీ యాజమా న్యాలు అడ్మిషన్స్ కోసంమంటూ తీవ్రమైన ఎండలు వున్నా కూడా ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ ను పని చేయిస్తున్నారన్నారు. వారు అనారోగ్య పాలు అవుతున్న పట్టించుకోవడం లేదని, పని చేస్తే చేయండి లేకుంటే మానుకోండి అని కూడా కొన్ని యాజమాన్యాలు హెచ్చరిస్తునయన్నారు.వారికి ఎలాంటి ఆరోగ్య భద్రత లేకుండా,కనీసం పిఎఫ్ లాంటివి కూడా చేయకుండా ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్, కాలేజీ యాజమాన్యాలు వారిని పనిచేయిస్తున్నా రన్నారు. సెలవు దినాలు పేరుతో వారికి సగం జీతాలు చెల్లిస్తూ, ఎక్కువ అడ్మిషన్ టార్గెట్లు ఇస్తున్నారన్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐ వైఎఫ్ నాయకులు సంజీవ్ పాల్గొన్నారు.

మంజునాథ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మదనపల్లి పట్టణం మున్సిపాలిటీ రెండో వార్డు మంజునాథ కాలనీ లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక సమస్యలను పరిష్కరించడం జరిగింది కాలనీవాసులు మాట ఇచ్చి ఓట్లు వేయించుకొని మోసం చేసిన ఎమ్మెల్యే కౌన్సిలర్ మంజునాథ కాలనీలో సమస్యలు మీద విస్తృతంగా పర్యటించిన మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకుడు షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎమ్మెల్యే కానీ కౌన్సిలర్ గాని మున్సిపాలిటీ సిబ్బంది గాని కమిషనర్ గాని మీకు రెండు నెలలు టైం ఇస్తున్నాను అప్పటిలోగా రోడ్లు కాలువలు సాంక్షన్ చేయాలని కోరుతున్నాను అలా పరిస్థితుల్లో సాంక్షన్ చేయకపోతే చంద్రకాలనీ బైపాస్ రోడ్ మీద సుమారు 2000 మంది కాలనీ ప్రజలతో తో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ఏకాగ్రతను, అరోగ్యాన్ని ఇచ్చేదే యోగా

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జరుగున్న వేసవి శిక్షణా శిబిరాలు 14రోజున విద్యార్థులకు యోగా వలన శరీరాన్ని, మనస్సును ఒక గాడిలో పెట్టి రెండింటిని సమతుల్యంలోకి తెచ్చేదే యోగ అని మాస్టర్ నారాయణ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. యోగాకు సమగ్రత, సంపూర్ణత్వం మరే ఇతర సాధారణ వ్యాయామాలకు ఉండదు అని శారీరక వ్యాయామాన్ని మించి ఎక్కువ ప్రయోజనాలున్నందునే పాశ్చాత్య ప్రపంచం కూడా ఇప్పుడు యోగా పట్ల ఆకర్షితులవుతున్నారు అని యోగాసనాల వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. మనసును కూడా స్పర్శించి, శరీరాన్ని మనస్సును బ్యాలెన్స్ చేసే శక్తి ఒక్క యోగాభ్యాసానికి ఉంది అని తెలియజేశారు. విద్యార్థులు యోగా చేయడం పట్ల ఆసక్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్స్ నవాబ్ జాన్, సుబ్రమణ్యం, సురేష్ జేమ్స్,సిబ్బంది శ్రీనివాసులు, సుబ్బమ్మ, నాగలక్ష్మి, హరికృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ కార్యకర్తకు సన్మానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నన్నపురెడ్డి సంజీవరెడ్డికి ఘనసన్మానం జరిగింది. పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ సీఎం నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా కడపలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి చేతుల మీదుగా సంజీవరెడ్డికి సత్కారం లభించింది. పార్టీ ఆవిర్భావం నుండి ఎర్రగుంట్లలో కార్యకర్తగా విశేష సేవలందించడం ఈ సత్కారానికి కారణమైంది. సంజీవ రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం సన్మానించడం సంతోషం కలిగించిందని తన తుదిశ్వాస వరకు పార్టీ జెండాను మోస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

25 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం మూడిండ్ల పల్లెకు చెందిన అన్నా టీడీపీ వెంకట సుబ్బారెడ్డి సహా సుమారు 25 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరినారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు, నాయకులు మరియూ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ సాబ్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, సురేష్ నాయుడు, ముక్తియార్, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి,మిల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైట్ హ్యాండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరుదైన రక్తదానం

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణానికి చెందిన రవణమ్మ అను మహిళకు పోరుమామిల్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు అనారోగ్య నిమిత్తమై హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది బి నెగిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధుమిత్రులు రక్తం కోసం ప్రయత్నం చేయగా చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించి పోరుమామిళ్ల కు చెందిన సుమంత్‌చే బి నెగిటివ్ రక్తం అత్యవసరంగా రక్తదానం చేపించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్స్ రసూల్, ప్రసాద్‌లు అడిగిన వెంటనే, రక్త దానం చేసినదుకు అభినందిస్తు కృతజ్ఞతలు తెలిపారు. రక్త దానం చేయాలనే ఉత్సాహవంతులు దయచేసి స్వచ్ఛంద సేవకులు మాలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలకు చేయూతనిచ్చి అత్యవసర పరిస్థితిలో రక్తమందక కొట్టుమిట్టలాడుతున్న రోగుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలనుకుంటే 8125991900, 9182990214వాట్స్ అప్ నంబర్ కి మెసేజ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు గోపి, రమణ పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ వితరణ

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలో ఉన్న వివేకానంద ఫౌండేషన్ సంస్థకు బద్వేలు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి తన దాతృత్వంతో 70 వేల రూపాయలు గల ఒక బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను ఆదివారం ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ అనాథశవాలకు అంత్యక్రియలు చేస్తున్న వివేకానంద ఫౌండేషన్ సంస్థకు రమణారెడ్డి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. అనాథలకు రామకృష్ణారెడ్డి, రామతులసిలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న వివేకానంద సేవాశ్రమంనకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఆశ్రమంలోని భోజన శాల మరమ్మతులకు తన వంతు సహాయం అందిస్తామని కల్లూరి రమణారెడ్డి, సిద్దమూర్తి రఘురామిరెడ్డిలు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిభాషా పాల్గొన్నారు.

రైతాంగ పోరాటయోధుడు కొల్లి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రముఖ రైతాంగ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు మూడవ వర్ధంతి సందర్భంగా ఆదివారం కడప సిపిఐ జిల్లా కార్యాలయం లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించా రు.. నాగేశ్వర రావు చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ నేత కొల్లి నాగేశ్వరావు అని కొనియాడారు. తన శ్వాస ఉన్నంతవరకు నిరాడంబర జీవితాన్ని గడిపి రైతుల పక్షాన గొంతెత్తిన పోరాట యోధుడు అని అన్నారు. రాష్ట్రంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దసరా వారిగా పోరుబాట నిర్వహిస్తున్నాం అని చెప్పారు.. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న సందర్భంగా ఎరువులు విత్తనాలు పెస్టిసైడ్స్ మొదలగు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉండేటట్లు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి కొమ్మది ఈశ్వరయ్య జిల్లా సహాయ కార్యదర్శులు జయన్న బాలచంద్రయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు వైవి సుదర్శన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు దస్తగిరి పాల్గొన్నారు.

అన్నదానం పుణ్యకార్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరానికి చెందిన కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య తల్లి అయిన కొండా సుబ్బమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ వద్ద ఉన్న ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి అమీర్‌బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా సుబ్బయ్య తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిరాశ్రయులకు ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని ఆయన కొనియాడారు. జన్మనిచ్చిన తల్లిని ఎవరు మరవకూడదని వారి జయంతి, వర్ధంతిని గుర్తు చేసుకుంటూ తమకు తోచిన విధముగా కార్యక్రమలు నిర్వహిస్తూ ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కత్తి రవీంద్ర, కడప సిటీ యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాయల్ కరిముల్లా, డివిజన్ ఇంచార్జి కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, సిటీ బిసి సెల్ కార్యదర్శులు కత్తి వెంకటరమణ, రాజశేఖర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల మహోత్సవంలో నేతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమన గుత్తి గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ చౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవంలో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన రాజకీయ నేతలు హాజర య్యారు. గ్రామంలో శనివారం అర్ధరాత్రి నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమ య్యాయి. గ్రామస్తులు అమ్మవారికి ఆదివారం తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామమంతా పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. బంధుమిత్రులను ఆదివారం విందుకు ఆహ్వానించడంతో గ్రామం జనసందోహంతో నిండింది. ఆయా పార్టీల నాయకు లు, కార్యకర్తల ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డితో పాటు వైసీపీ, టీడీపీ పార్టీలకు చెందిన పలువురు చోటా, మోటా నాయకులు హాజరయ్యారు.

ఎస్‌టిఎఫ్ కడప, పెండ్లిమర్రి మండల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపలోని అక్షర స్కూల్లో ఆదివారం ఎస్‌టిఎఫ్ పెండ్లిమర్రి కడప మండల ఉపాధ్యాయుల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కడప మండల అధ్యక్షునిగా రామిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గాలి శ్రీనివాసులును ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పెండ్లిమర్రి అధ్యక్షులుగా ఆర్ ప్రసాద్ రావు, మండల ప్రధాన కార్యదర్శిగా సి అబ్దుల్ ఖాదర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యాయులును ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామాంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టిఎఫ్ యూనియన్ నిరంతర పనిచేస్తుందని తెలిపారు. టెన్ ప్లస్ టులో ప్రమోషన్ తీసుకున్న పి.జి.టి ఉపాధ్యాయులకు రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. అదేవిధంగా బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు మరియు ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఆవుల రామచంద్ర, ఎం.వెంకటసుబ్బయ్య, జిల్లా నాయకులు సాగర్ ,అబ్దుల్ సలాం, రవిశంకర్, ప్రదీప్ రెడ్డి, నాగమహేశ్వరయ్య పాల్గొన్నారు.

అమ్మవారికి మకరతోరణం బహుకరణ



విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక అంకాలమ్మగుడిలో వెలసిన అమ్మవారికి పోలి శెట్టి వెంకట రత్నమయ్య భార్య కృష్ణవేణమ్మ వెండి మకరతోరణం బహుకరిం చారు. నాలుగున్నర కిలోల బరువు ఉంటుందని చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ తెలిపారు. దాతలు సమర్పించిన మకరతోరణాన్ని అమ్మవారికి అలంకిరించారు కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహాని కి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి రాజీవ్‌గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందన్నారు. రాజీవ్‌గాంధీ తనయుడు రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాల న్న దేశ ప్రజల ఆకాంక్ష రాబోవు ఎన్నికల్లో నెరవేరబోతుందన్నారు. ఇందుకు ఇటీవల వెలువడిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు ఓ ఉదాహరణ అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఆశించిన ఫలితం అందించింది అనడానికి కర్నాకట ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయన్నారు. కన్నడిగులు కాంగ్రె స్‌కు పట్టం కట్టడం శుభపరిణామన్నారు. రాబోవు కాలంలో దేశమంతటా కాంగ్రెస్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయని, అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

గ్రామాలు శాంతికి చిహ్నాలు కావాలి: ఎస్ఐ సంజీవరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గ్రామీణ ప్రాంతాలు శాంతికి చిహ్నాలుగా మారి ప్రజా జీవితం స్నేహపూరిత వాతావరణంలో సాగే లా ప్రతి ఒక్కరు సహ కరించాలని కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి ఉద్బోటించారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మాలేపాడు గ్రామంలో నాకాబంధీ నిర్వహిం చి అనుమానితుల ఇళ్లు, కలందొడ్లలో సోదాలు నిర్వహిం చారు. అనంతరం గ్రామస్తులను ఓ చోట సమావేశ పరిచి ఫ్యాక్షన్ ద్వారా కలిగే కష్టనష్టాలను వివరించారు. తద్వారా చిన్నాభిన్నమయ్యే కుటుంబ వ్యవస్థను కళ్లకు కట్టినట్లు తెలిపారు. శాంతియువ వాతావరణంలోజీవించడం ద్వారా కలిగే ప్రయో జనాలను విశదీకరించారు. సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలే తప్ప గొడవలకు దిగి శాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఆయన తేల్చిచెప్పారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి జాతరలో రాజకీయ నాయకులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని మల్లెపల్లె పంచాయతీ పరిధిలోని మల్లెపల్లె, లింగాలదిన్నె పల్లె గ్రామాలలో గ్రామ దేవత పెద్దమ్మ జాతరను అంగరంగ వైభవంగ నిర్వహించారు. అమ్మవారికి బోనాలతో ముక్కులు చెల్లించి బోనాలతో అమ్మవారికి ముక్కుబడులను చెల్లించారు. పండుగ వాతావరణంగా గ్రామాలలో బంధుమిత్రులతో పండుగ వాతావరణంగా మారింది. ఈ పెద్దమ్మ తల్లి జాతరలో తెలుగుదేశం పార్టీ మైదుకూరు ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ అమ్మవారి జాతరలో పాల్గొన్నారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు. వైకాపా నాయకులు జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామ గోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్న కుమార్ యాదవ్‌తో పాటు సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం డైరెక్టర్ నేలటూరు సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ భర్త మణ్యం శంకర్‌రెడ్డితో పాటు వైకాపా నాయకులు కార్యకర్తలతో పాటు టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మిల్లు శ్రీనివాసులు, మల్లెపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణయాదవ్, ముడమాల పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి శాశ్వత పరిస్కారం

విశాలాంధ్ర - లింగాల : లింగాల గ్రామంలో త్రాగునీటికి శాశ్వతపరిస్కారం లభిం చనుంది. ఇంతవరకు ఫ్లోరైడ్ ఎక్కువగా ఉన్న నీటిని ప్రజలకు సరఫరాచేస్తున్నారు. అయితే త్రాగునీటి సమస్యను గ్రామప్రజలు కొన్నిరోజుల క్రితం కడప ఎంపి అవినాష్ రెడ్డీ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే అయన స్పందించి రెండు కొత్త బోరు బావులను తవ్వించారు. అందులో మంచినీరు లభించింది. అయితే బోరుబావులు తవ్వినకూడా పైప్ లైన్ లేక వాటినుండి నీటిని సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది.అయితే అవినాష్ రెడ్డీ మరొకసారి ఇటీవల లింగాల గ్రామ పర్యటనకు వచ్చినపుడు గ్రామస్తులు త్రాగునీటి సమస్యను వివరించారు. వెంటనే పైప్ లైన్ ఏర్పాటు చేసి రెండు వారాల్లో మంచినీటిని సరఫరా చేయాలనీ వైసిపి నాయకుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు. వెంటనే ఆయన జిఐ పైపులను ఆదివారం తెప్పించారు. త్వరగా పైప్ లైన్ ఏర్పాటు చేసి మంచినీరు సరఫరా చేస్తామని, అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎంపి అవినాష్ రెడ్డీకి చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియచేసారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : స్వర్గీయ మాజీ ప్రధాని "రాజీవ్ గాంధీ" 32వ వర్ధంతి సందర్భంగా రాజంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోమిశెట్టి మనోహర్ బాబు ఆధ్వర్యంలో వారి నివాసంలో ఆదివారం ఉదయం 11 గంటలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మనోహర్ బాబు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు అన్నారు. మన దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనుడు రాజీవ్‌గాంధీ అన్నారు. మన దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలు అని గ్రామపంచాయతీ వ్యవస్థను స్థాపించారని భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత అని కొనియాడారు. దేశం కోసం వారి కుటుంబం ప్రాణాలు త్యాగాలు చేసిన కుటుంబం అని 2024లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ అహర్నిశలు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజా, సాయి, శివ, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

రూ.223కోట్లతో తాగునీటి, డ్రైనేజి కాలువల ఆధునీకరణ: ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో రూ.223 కోట్లతో త్రాగునీటి పైప్‌లైన్ మరియు డ్రైనేజీ కాలువల ఆధునీకరణ పనులకు శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్‌లో త్రాగునీటి పైప్‌లైన్ మరియు డ్రైనేజీ కాలువల ఆధునీకరణ పనులకు శంఖుస్థాపన కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజికవర్గంలో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దాదాపు రూ.1600కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. గతంలో ఏ పాలక ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. 70సంవత్సరాల క్రితం వేసిన త్రాగునీటి పైప్‌లైన్ మార్చడమే కాకుండా, 5ప్రధాన కాలువలను ఆధునీకరించేందుకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ తన వార్డులో దాదాపు రూ.60కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. తన వార్డు ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, కోనేటి సునంద, పబ్లిక్ హెల్త్ ఎస్సీ శ్రీనాద్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పాలిసెట్ ఫలితాలలో జెవివి విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శనివారం విడుదలైన పాలిసెట్ ఫలితాలలో జనవిజ్ఞాణ వేదిక వారు అందించిన ఉచిత కోచింగ్‌లో పాల్గొన్న విధ్యార్థులకు మంచి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టిం చారని జనవిజ్ఞాణ వేదిక(జెవివి) పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు డా.శివారెడ్డి, సునీతలు తెలిపారు. ఈ ఫలితాలలో తమ విధ్యార్థులు ఎ.మహీధర్‌రెడ్డి-507వ ర్యాంక్, పవన్ సాయి- 600వ ర్యాంకు, కులాయమ్మ-1097వ ర్యాంకు, మేఘన-3109, షేక్ మొహమ్మద్ అద్నాన్-3608, ధనుంజయ-5471, అక్షయ-7568, సునయన-9918వ ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ డా.చక్రధత్, ప్రధాన కార్యదర్శి సునీతతో పాటు జనవిజ్ఞాణ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్యారమ్స్, లూడో ఆటల శిక్షణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పౌర గ్రంధాలయ శాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాలబాలికల గ్రంధాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విధ్యార్థులకు కార్యమ్స్, లూడో ఆటలకు శిక్షణ ఇచ్చారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా కవి రచయిత జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ విధ్యార్థులు సెల్‌ఫోన్‌లకు, టీవీలకు, వీడియో గేమ్స్‌లకు అలవాటు కాకుండా క్యారమ్స్, లూడో గేమ్‌ల వల్ల వారికి పట్టుదల, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కథా రచయిత డీకె చదువుల బాబు, గ్రంధాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, భాస్కర్‌రాజు, విధ్యార్థులు పాల్గొన్నారు.

అన్నమయ్య డ్యాం బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-సిద్ధవటం : అన్నమయ్య డ్యాం బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయ కులు దినేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు మోకాలు అడ్డే విధంగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్నమయ్య డ్యాం వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక నెలలో పక్కా గృహాలు నిర్మాణం చేపడతా మని అధికారులు ప్రకటించారని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి ఆదుకోవాలని రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు అతికారి దినేష్ తెలియజేశారు. మా రాష్ట్ర నాయకులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వానికి ఒక నెల లోపల అన్నమయ్య డ్యామ్ నిర్వాసిత కుటుంబాలకు ఆదుకోవాలని ట్విట్ చేశారని బాదిత కుటుంబాలకు అన్ని మౌలిక వసతులు సమకూర్చి త్రాగునీటి సమస్య మరియు రహదారులు, విద్యుత్ దీపాలు అన్ని సమకూర్చాలని, రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతికారి దినేష్ అధికారులను కోరారు.

చదువుతో ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : విద్యార్థులు చదువుతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హుస్సేన్ అన్నారు. పోరుమామిళ్ల లోని గ్రంధాలయములో జరుగుచున్న సమ్మర్ క్యాంపును ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోని చక్కగా చదవాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు నెర వేర్చడం విద్యార్థుల బాధ్యత అన్నారు. విద్యార్థులకు సోమ, మంగళవారాలలో పాటలు, కథల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోగ్రంధాలయ అధికారి ఆఫ్రిది, జన విజ్ఞాన వేదిక నాయకులు దాదాపీర్, పాఠకులు యశ్విత, అయిమెన్, జస్విత, మోక్షిత, ఖాజావలి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

DAV LOUIS VICAT BHARATHI VIDYA MANDIR

Nallalingayapalli(Village), Kamalapuram (Mandal),YSR Kadapa(District)

Andhrapradesh (State)-616289 Website:www.davbharathividyamandir.com

Invite Applications for the following posts for the Academic Year 2023-24.

TGT & PRT : Telugu, English,Hindi,Mathematics,Science,Social Science, Computer Science.

Eligibility : Graduate/PostGraduate with B.Ed., TET qualified, must have Excellent Computer Literacy and written & Communicating skills.

Other Posts:

NTT : Graduate with D.Ed/D.E.C.E/B.Ed., TET qualified.

ACCOUNTANT : Graduate in Commerce & Proficiency in Tally & Day to day accounts with computer knowledge.

LIBRARIAN : Graduate/Post Graduate in Library Science.

Submit your application within 5days of publication of the advertisement through email.E-mail id: davlvbvmrecruitment @gmail.com/ davlouisvicatbharathi @gmail.com

Only short-listed candidates will be called for an interview.

No TA/DA will be paid. **HEAD MASTER**

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ఎయిడ్స్ రహిత మండలంగా కృషి చేద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎయిడ్స్ రహిత మండలంగా కృషి చేద్దాం అని ప్రభుత్వ డాక్టర్ కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం ప్రభుత్వ వైద్యశాల వద్ద ఎయిడ్స్ తో మరణించిన వారికి డాక్టర్ ఆధ్వర్యంలో నిశ్శబ్ద కొవ్వొత్తులతో తెలిపిన సంఘీభావ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దామన్నారు. ఎయిడ్స్‌కు మందు లేదు, నివారణ ఒక్కటే మార్గం అని పేర్కొన్నారు. ఎయిడ్స్ పై స్థానికులలో చైతన్యం తీసుకురావడానికి ఎయిడ్స్ సిబ్బంది కృషి చేయాలన్నారు. చాలా వరకు ఎయిడ్స్ తగ్గుముఖం పట్టిందన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ వి సాదక్ మస్తాన్, సిడిఎస్ ఓఆర్డబ్ల్యు డి వెంకటేష్, ఎల్ డబ్ల్యూ ఎస్ ఓఆర్ డబ్ల్యు సి రామసుబ్బారెడ్డి, ఆరోగ్యమిత్ర రవి, ఆసుపత్రి స్టాఫ్ పి సునీత, ఎం వాసు, పి లక్ష్మి తదితరులు కొవ్వొత్తులు పట్టుకొని నిశ్శబ్ద సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు.

అకాల వర్షాలు... అపార నష్టం

ఈదురు గాలుల బీభత్సం- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వడగళ్ల వర్షం

పెను గాలుల ధాటికి కూలిన రేకుల షెడ్లు - నేల రాలిన మామిడి కాయలు - పలువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : అకాల వర్షాలు రైతన్నకు అపార నష్టాన్ని మిగిల్చాయి. ఆదివారం సాయంకాలం కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలులు తోడవడంతో మండలంలోని పలు ప్రాంతాల్లో రేగుల షెడ్లు కుప్పకూలిపోయాయి. దీంతో మండలంలోని సిద్దకవాండ్లపల్లెకు చెందిన కృష్ణారెడ్డి,లక్ష్మీదేవి దంపతులతో పాటు తురకపల్లె చెందిన ఛిబీ అనే మహిళ ఇంట్లో ఉండే సమయంలో చెట్టు కూలిపోయి ఇంటిపై పడడంతో తీవ్ర గాయాలు కాగా వారిని స్థానికులు లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెనుగాలుల బీభత్సానికి మండలంలోని మామిడి రైతు పంట చేతికందే సమయంలో కుదేలైపోయాడు. పక్వానికి వచ్చిన మామిడి పంట కాస్త నేల రాలిపోగా మామిడి రైతులు గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్లో నేలరాలిన మామిడికాయలకు ధరలు లేకపోవడంతో రైతన్నకు గోరుచుట్టు పై రోకటి పోటు అన్న చందంగా మారింది. ప్రతి సంవత్సరం మామిడి పంట పక్వానికి వచ్చే సమయంలో ఈదురు గాలులకు మామిడికాయలు రాలిపోతూనే ఉన్నాయని ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు వాపోతున్నారు. ఉద్యాన పంటలైన టమోటా తోపాటు పూల సాగు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉద్యాన అధికారుల దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన ప్రతి రైతుకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహకారంతో నష్టపరిహారం వచ్చేలా చూస్తానని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి అంబబతిన లక్ష్మీదేవిలు తెలియజేశారు.

మామిడి రైతును అన్ని విధాల ఆదుకుంటాం: ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి:

అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతును అన్ని విధాల ఆదుకుంటాం. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తా. ఈదురు గాలులకు కుప్పకూలిన రేకుల షెడ్ల స్థానంలో వారికి ప్రభుత్వం ద్వారా పక్కా గృహాలు మంజూరు అయ్యేలా చూస్తాను. ఉద్యాన పంటల్లో నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందేలా సీఎం దృష్టికి తీసుకెళ్తాను.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

విశాలాంధ్ర-మదనపల్లి : పేకాట స్థావరంపై పోలీసులు దాడుల నిర్వహించి 20 బైకులు, ఏడుమంది జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద రూ. 24 350 నగదును సీజ్ చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధిం చి మదనపల్లి రూరల్ ఎస్సై సుధాకర్ కథనం.. మండ లంలోని, పుంగనూరు రోడ్డు, వలసపల్లి పంచాయతీ, గ్రీన్ ల్యాండ్ డాబా ఎదురుగా ఉన్న యాతాల వంకలో పెద్దఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందింద న్నారు. ఈ మేరకు ఎస్సై సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 20బైకులతో పాటు ఏడుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద రూ. 24,350 నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కూలిన ప్రభుత్వ వైద్యశాల ప్రహరీగోడ

విశాలాంధ్ర-గాలివీడు:గాలీవానకు గాలివీడు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రహరీగోడ కుప్ప కూలింది. ఆదివారం సాయంకాలం పెద్దఎత్తున గాలీవాన రావడంతో ఆసుపత్రి ప్రాంగణంలో వున్న వృక్షాలు విరిగి ప్రహరీ గోడపై పడటంతో ఒక్కసారిగా గోడ కుప్పకూలింది. దీంతో ఆసుపత్రి ముందు భాగంలో ప్రవేశద్వారం వద్ద వున్న రక్షణ గోడ పూర్తిగా నేలమట్టమైంది.అయితే ఆసమయంలో సిబ్బంది ఎవరూ అక్కడ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

జేఎల్ఎం పనితీరు బేస్

విశాలాంధ్ర -గుర్రంకొండ: ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన జగనన్న కాలనీ గృహాలకు విద్యుత్ మీటర్, సంబంధించిన అన్ని ఉచితముగా ప్రభుత్వం అందిస్తోంది. ఎలాంటి అవినీతి కి చోటు లేకుండా పని కొనసాగిస్తు న్న గుర్రంకొండ సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ పని తీరు పై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 3 సచివలయాలకు కలిపి ఒకే ఎనర్జీ అసిస్టెంట్ ఉన్న కూడా, అటు సచివాలయంకి - విద్యుత్ శాఖ కి సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నారు.

గంగమ్మ ఆలయంకు వేలాదిగా తరలిన భక్తులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయంకు ఆదివారం వేలాది మంది భక్తులు తరలి రావడంతో జాతరలా మారింది. గంగమ్మ ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి రావడంతో క్యూ లైన్ లో గంటల కొద్ది వేచి ఉండడంతో ఆలయ చైర్మన్ ఆలయ నరసింహారెడ్డి, ఈవో రవీందర్ రాజు లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి మొక్కలు ఉన్న భక్తులు బోనాల సమర్పించి తలనీలాలు అర్పించారు. ఆలయ ప్రాంగణంలో చెరుకుల బండ్లు, శీతల పానీయాల అంగళ్లు, మిఠాయి అంగళ్లు వెలిసాయి. ఆలయ పూజారులైన ఆదిమూలం వంశీయు లు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రినికలసిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన వైసీపీ నాయకుడు అబ్దుల్ కలీమ్ కు రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భవనరుల శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందనలు తెలిపారు . ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గా నియమించబడిన నేపథ్యంలో అబ్దుల్ కలీమ్ ఆదివారం సదుంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'కంగ్రాట్స్ కలీమ్' అంటూ అభినందించి, సాలువతో సత్కరించారు. రాష్ట్రంలోని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉర్దూను రెండో అధికార భాషగా అమలు చేస్తోందని, ఉర్దూ సాహిత్యం, భాషాభివృద్ధికి ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అటు పాలనలోనూ, ఇటు సంక్షేమ పథకాల అమలులోను మైనారిటీలకు ప్రాధాన్యత కల్పిస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలు సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా, మాజీ సర్పంచ్ ఏఎస్ హుమయున్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లిలో యువకుడు అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లిలో గుజరి ఏరుకోవడానికి బీటీ కళాశాల కాంపౌండ్ కు వెళ్లిన గుర్తు తెలియని యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. ఆదివారం మదనపల్లి లో చోటుచేసుకున్న ఘటనపై ఒకటవ పట్టణ సీఐ మహబూబ్ బాషా కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం, రేస్ బిఈడీ కాలేజ్ సమీపంలోని బి. టి కళాశాల గ్రౌండ్ లో గుజిరి సామాగ్రిని ఏరుకోవడానికి ఓ గుర్తు తెలియని 25ఏళ్ల యువకుడు గోడ దూకి వెళ్లడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో అతను అక్కడి కక్కడే అనుమానస్పదస్థితిలో చనిపోయి ఉండడాన్ని స్థానికులు గుర్తించి సమాచారం అందించడం జరిగిందని చెప్పారు. చనిపోయిన యువకుడు ఎవరనేది ఇంకా తెలియరాలేదన్నారు. సంఘటన స్థలంలో మృత దేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి, అనంతరం జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామన్నారు. యువకుడు అనుమాన స్పదస్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా పోస్టుమార్టం నివేదికలో వచ్చే రిపోర్టు ఆధారంగా ఏ కారణంతో మృతి చేందాడో తేలాల్సి ఉందని చెప్పారు.

గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేడా, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలంలోని తాళ్ళపాక గ్రామ నందు కడప జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు యోగీశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం తాళ్లపాక గంగమ్మ తల్లి జాతర కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి మరియు సిద్ధవటం మండలం ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చొప్ప యల్లరెడ్డి పాల్గొన్నారు. ముందుగా జాతరలో గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆలయ సిబ్బంది సాంప్రదాయపద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ తాళ్లపాక ప్రజలు గంగమ్మ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. వీరి వెంట వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్ రాయచోటి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: 2వ జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్షిప్ - 2023 క్రీడలకు రాయచోటి మండలం నికి చెందిన భూమారపు హర్ష కుమార్ ఎన్నికయ్యారు. జాతీయ క్రీడలు అరుణాచల్ ప్రదేశ్ లోని ఈటా నగర్ లో ఈనెల 19 నుంచి 21 తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిపోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థి ప్రస్తుతం తిరుపతిలోని విద్యానికేతన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. స్కూల్ కోచ్ రజిని నేతృత్వంలో క్రీడల్లో పాల్గొనడానికి వెళ్లి. అక్కడ కూడా గెలుపొందారు. జాతీయస్థాయి క్రీడల్లో ఎదిగేందుకు ప్రోత్సాహం అందించిన శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ ఎం. మోహన్ బాబు, సీఈవో ఎం.విష్ణు బాబు,ప్రిన్సిపాల్ రాజేష్ పాటిల్,వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్,కోచ్ రజిని కుమార్,ఆంధ్ర ప్రదేశ్ కర్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వరమ్మ, సెక్రటరీ వై. మోహన్, సురేందర్ రెడ్డి లకు విద్యార్థి భూమారపు హర్ష కుమార్ కృతజ్ఞత లు తెలియజేశారు. రాయచోటి మండలం నుంచి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థి తండ్రి,భూమారపు ఆంజనేయులు ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రాజంపేట బీజేపీ పార్లమెంట్ కన్వీనర్‌గా సాయి లోకేష్

విశాలాంధ్ర -రాజంపేట : బిజెపి రాజంపేట పార్లమెంటు కన్వీనర్ గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి లోకేష్ ను నియమిస్తూ శుక్రవారం గన్నవరం లో జరిగిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశాలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ప్రకటించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, అసమర్థ పాలనను ఎండగడుతూ వైసీపీ నెరవేర్చని వాగ్దానాలను నిరసిస్తూ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రజా చార్జిషీటు ను దాఖలు చేయాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందని తెలిపారు. అలాగే, దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జూన్ నాటికి తొమ్మిది సంవత్సరాలు పూర్తవతున్న సందర్భంగా ఆయన సాధించిన విజయా లు, అభివృద్ధి, సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలకు వివరించమని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశాలలో తనపై విశ్వాసంతో రాజంపేట పార్లమెంటుకు కన్వీనర్ గా తనను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకి ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను మనసా, వాచా, కర్మణా చిత్తశుద్ధితో నిర్వర్తించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికలలో రాజంపేట పార్లమెంట్ పరదిలో బిజెపి గెలుపే తన ధ్యేయ మని ఇందుకుగాను గ్రామస్థాయి కార్యకర్తల నుంచి నాయకులను, ప్రజలను కలుపుకొని రాజంపేట పార్లమెంట్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో భరత్, శ్వేత దంపతుల రెండవ కుమారుడు అర్జున్ పుట్టినరోజు సంధ్భం గా భరత్,శ్వేతల ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండ పల్లె ప్రేమాలయం వృద్ధాశ్రయం నందు అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షు లు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం అని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న అర్జున్ కు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. అనంతరం దాతలు భరత్,శ్వేత దంపతులు మాట్లాడుతు ఈ రోజు మా రెండవ కుమారుడు అర్జున్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి,ఉపాధ్యక్షులు లయన్ వి హరీష్ చంద్ర,లయన్ వి నారాయణ రెడ్డి,దాత కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమం మేనేజర్ సుబ్బయ్య,దేవనాథ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు వారి ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పీలేరు : ప్రసాద్ హాస్పిటల్ నందు శ్రీ వెంకటేశ్వర అరవింద్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి శిబిరం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి 120 మంది కంటి పరీక్షలు రావడం జరిగింది వీరిని పరీక్షించి 30 మందికి ఐఓఎల్ అనగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయడానికి ఎంపిక చేసి అరవింద్ హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది. అలాగే మిగిలిన రోగులకు పరీక్షించి వారికి కంటి మందులు ఇవ్వడం జరిగింది. ఈ మెగా వైద్య శిబిరంలో అరవింద్ హాస్పిటల్స్ వైద్య సిబ్బంది పీరియడ్ లైన్స్ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ సదాశివరెడ్డి సెక్రటరీ పామిడి మహేష్ ఆర్థిక కార్యదర్శి

అన్నమయ్య డ్యాం వరద బాధితులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం

విశాలాంధ్ర రైల్వేకోడూరు: అన్నమయ్య డ్యాం తెగిపోయి వరద ఉధృతికి కట్టుబట్టలతో నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మైసూరువారిపల్లి గ్రామ పంచాయతీలోని మామిడికాయల యార్డు వద్ద ఉన్న జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య డ్యాం వరద విలయ తాండవం జరిగి 18 నెలలు అయినా బాధితులకు సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులకు ఒక నెలలోనే అన్ని సహాయ కార్యక్రమాలు పూర్తి చేస్తామన్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష హామీ కూడా నెరవేరలేదన్నారు. అనేకమార్లు జనసేనపార్టీ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిప్పులు చెరిగారు. స్వయంగా సిఎం అన్నమయ్య డ్యాం వరద బాధితులను పరామర్శించి మూడు నెలలలో గృహాలు రెడీ అవుతాయని చెప్పి వెళ్లారు. కానీ సిఎం హామీ ఇంతవరకు నెరవేరలేదన్నారు. నేటికీ అన్నమయ్య డ్యాం బాధితులు వానకు గాలికి ఎండకు పరదాల కిందనే తలదాచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కడప అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ శ్రేణులను సమన్వయంతో అందరినీ కలుపుకొని అన్నమయ్య డ్యాం వలన దెబ్బతిన్న వరద ప్రాంతాలు ఎగువమందపల్లి, దిగువ మందపల్లి, తోగూరుపేట, పులపత్తూరు, దళితవాడ అత్యధికంగా దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి సుమారు 40 లక్షల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందజేసి జనసేనపార్టీ మానవత్వాన్ని చాటుకున్నదన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించి విలువైన వైద్య సేవలు అందించి ఆరోగ్యాన్ని కాపాడమన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రెండుసార్లు జిల్లా మరియు రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. నాదెండ్ల మనోహర్ పర్యటించి అనేక వేదికల మీద ఫోటోలతో సహా ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం దారుణం అన్నారు. జనసేన పార్టీకి మద్దతు ఇస్తున్న మందపల్లి ప్రజలపై వైసిపి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పగడాల వెంకటేష్, జోగినేని మణి, ఆలం రమేష్, ముద్దపోలు రామసుబ్బయ్య, పగడాల చంద్రశేఖర్, బీదం నవీన్ కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ రచయితల సంఘం(అరసం) అన్నమయ్య జిల్లా శాఖ ఆవిర్భావం

విశాలాంధ్ర- మదనపల్లె రూరల్: విశాల ఆంధ్రప్రదేశ్ నుండి తెలం గాణ విడిపోయాక ఏర్పడ్డ నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగి నూతన జిల్లాలు ఏర్పడిన సందర్భంలో పూర్వ చిత్తూరు, కడప జిల్లాలలోని ప్రాంతాలతో కూడిన రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాన్ని అన్నమయ్య జిల్లాగా ఏర్పాటు చేయడం తెలిసిందే. నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ(అరసం, ఆంధ్రప్రదేశ్)నికి ప్రాతినిధ్యం లేదు. ఆ లోటును భర్తీ చేస్తూ నేడు స్థానిక బెసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో అరసం అన్నమయ్య జిల్లా శాఖను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరసం భావజాలం కలిగిన రచయితలు అందరూ సమావేశమై జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అరసం విధివిధానాలు, లక్ష్యాలపై చర్చించుకున్నారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ కూడా సమాజంలో పేరుకుపోయిన అశాస్త్రీయ భావజాలాలను పోగొట్టి, శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించే విధంగా అరసం సభ్యులు రచనలు చేయాలని ముక్తకంఠంతో కార్యాచరణను రూపొందించుకున్నారు. ఈ సమావేశంలో అరసం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా పోతబోలు రెడ్డప్ప గౌరవాధ్యక్షులుగా శ్రీ జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి , ప్రధానకార్యదర్శిగా కవితశ్రీ(డా. దేరంగుల శ్రీనివాసులు) కోశాధికారిగా శ్రీమతి రామిగాని ఉమాదేవి , ఉపాధ్యక్షులుగా శ్రీమతి ఎండపల్లి భారతి కార్యదర్శులుగా శ్రీ కె శ్రీనివాసులు రెడ్డి , శ్రీ వినాయకం ప్రకాశ్ , కార్యవర్గ సభ్యులుగా శ్రీ టి ఎస్ ఏ కృష్ణమూర్తి , శ్రీ ఎం శ్రీనివాసులు నాయుడు గారు, శ్రీ ఎం. రాఘవరెడ్డి , శ్రీమతి మోహనవల్లి , శ్రీమతి ఇండ్లూరి అంజలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నిక వివరాలను రాష్ట్ర కార్యవర్గానికి పంపించారు. ఈ చారిత్రక సమావేశంలో పాల్గొన్న సభ్యులందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

భక్తుల సందడిలో దేవరరాయి నల్ల గంగమ్మ ఆలయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె లోని శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తుల సందడిలో మారుమొగింది.వేకువ జామునుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కోరిన కోరికలు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పాలీసెట్ ర్యాంకర్‌ను అభినందించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: ఏపి పాలిసెట్ లో రాష్ట్ర స్థాయిలో 241 ర్యాంకు సాధించిన రాయ చోటి ప్రాంతానికి చెందిన వేదశ్రీ ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అభినం దించారు. కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ర్యాంకర్ కు ఎంఎల్ఏ సూచించారు. కార్యక్రమంలో ఎస్ బి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు సుధాకర్, కౌన్సిలర్ కొలిమి ఛాన్ బాష పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు నేటి తరానికి ఆదర్శం

విశాలాంధ్ర -బి కొత్తకోట: మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత అందరికీ ఆదర్శవంతుడు యుగపురుషుడు అయినా తారక రామారావుకు ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని ఆయన అన్నారు ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంత గొప్ప నాయకుడికి శత జయంతి ఉత్సవాలు జరపడం హర్షనీయమన్నారు అదేవిధంగా తెలుగు ప్రజలకు తెలుగు జాతిని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. భారతదేశంలో రాజకీయ మహా మహుల్ని ఎదిరించి ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కి చెందుతుందన్నారు. అలాంటి నాయకుడికి భారతరత్న ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉందని ఇలాంటి గొప్ప నాయకున్ని తెలుగుజాతి ఉన్నంతవరకు గుర్తించుకోవాలని ఆయన అన్నారు. రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవం తీసుకువస్తారని వాటికి మనం అందరూ కష్టపడి పార్టీ బలో పేతానికి కృషి మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఘనంగా అమ్మవారికి పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద మాదిగపల్లిలో వెలసి ఉన్న మాతమ్మ తిరుణాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు. అనంతరం పుట్ట బంగారు తెచ్చి అమ్మవారికి పూజ చేయడంతో పాటు పొంగు బాలు పెట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

మాల మహానాడు ఐక్యవేదిక నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో రాష్ట్ర మాల మహానాడు ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి గుఱ్ఱం నారాయణ ఆధ్వర్యంలో ,రాయలసీమ రీజినల్ కన్వీనర్ చీకటపల్లి రామాంజులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ ఎన్నిక చేయడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు ఐక్యవేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు మహేష్ ,ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గుంతాటి మురళి ,తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లపల్లి శివకుమార్ ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ, జిల్లా అధ్యక్షురాలు కే రెడ్డమ్మ పాల్గొనడం జరిగినది. నూతన కార్యవర్గ సభ్యులు, నక్క వెంకటరమణ జిల్లా అధ్యక్షులు, పాటూరు దామోదరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ , బెల్లం రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు, మద్దెల రమేష్ జిల్లా కార్యదర్శి, జి రామానుజు లు జిల్లా ప్రధాన కార్యదర్శి, బి శేఖర్ జిల్లా కో కన్వీనర్, నాలే వాళ్ల పల్లి దుబ్బ భాను ప్రకాష్ గౌరవ సలహాదారులు, దుబ్బ విశ్వకాంత్ బాబు జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ,జి. ఎన్ .రాజు జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ, మల్లేపల్లి చంద్రయ్య మండల కన్వీనర్, ఎన్నుకోవడం జరిగినది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురం నారాయణ గారు మాట్లాడుతూ దళితులు అభివృద్ధి చెందాలంటే భూ పంపిణీ జరగాలి కరెక్ట్ గా సరైన పద్ధతిలో రిజర్వేషన్ ఫలాలు సక్రమమైన పద్ధతిలో అమలు చేయాలని ఉన్నత విద్యాభ్యాసం తోనే దళితులు అభివృద్ధి చెందుతారు కావున ప్రభుత్వం ఈ రాజ్యం రిజర్వేషన్ ఫలాలను రిజర్వేషన్ శాతాన్ని అమలు చేయకుండా భూ సంస్కరణలు చేయకుండా కేవలం కల్లిబుల్లి మాటలతో నీకు ఏదో చేస్తాం నీకు ఎంతో చేస్తాం నీకు ఏదో చేస్తాం కల్లిపుల్లి మాటలు తప్ప దళితులు అభివృద్ధి ఎక్కడ నిజంగా ఈ రాజ్యానికి దళితులపైన ప్రేమ చిత్తశుద్ధి ఉంటే వెంటనే భూ సంస్కరణ లు రాజ్యాంగంలో ఉండేటు వంటి ఫలాలను సక్రమంగా అమలు చేస్తే దళితులు రాజ్యాంగానికి దగ్గర చేరువవుతారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బెల్లం పురుషోత్తం, పల్లం నారాయణ , జి సురేష్ బాబు ,జి బాబు, డి కగేంద్ర, డి ప్రకాష్, డి లోకేష్ ,పాల్గొన్నారు.

బాల్యం.. బుగ్గిపాలు ..!

- కాగితాలలకే పరిమితమైన బాల కార్మిక చట్టాలు - ఇటుక బట్టీల్లో కాలిపోతున్న చిన్నారుల బతుకులు
- మెకానిక్ షెడ్లు, హోటళ్లల్లోనూ ఎక్కడ చూసిన వీరే - బాల కార్మిక నిర్మూలనపై కనిపించని అవగాహన

విశాలాంధ్ర -రాజంపేట: నేటి బాలలే..రేపటి భావి భారత పౌరులు అన్న చాచాజీ మాటలు కార్యరూపం దాల్చడం లేదు. బలపం పట్టాల్సిన వయసులో బరువులు వెతుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఈ వ్యవస్థకు అంతం లేకుండా పోతుందనేందుకు ఈ ఇటుక బట్టీలే నిదర్శనం. ఎన్ని చట్టాలు ఉన్నా ఫలితం శూన్యం కావడంతో చిన్నారుల బాల్యం ఇటుక బట్టీల్లో కాలిపోతుంది. రాజంపేట పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి ఇటుక బట్టీలలో, భావన నిర్మాణరంగం, మెకానిక్ షెడ్లలో, పలు ఇతర పరిశ్రమల నిర్మాణ పనుల్లో బాల కార్మికులు దర్శనమిస్తుండడం గమనార్హం. మరో 20 రోజుల్లో పాఠశాలలు పున ప్రారంభించే సమయంలో అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత బాల కార్మికుల నిర్మూలనా చట్టం పట్ల శ్రద్ధ వహించకపోవడంతో చిన్నారులు బాల కార్మికులుగానే మిగిలిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మండల వ్యాప్తంగా పదుల సంఖ్యలో నడుస్తున్న ఇటుక బట్టీలు, బ్రిక్స్ కేంద్రాలలో ఇదే మాదిరిగా బాల కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.

రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేటలో బైపాస్ రోడ్డుకు ఆనుకొని చిన్న తరహా సిమెంట్ బ్రిక్స్ కేంద్రాలు, ఇటుక బట్టీలు కుప్పల కుప్పలుగా వెలిసాయి.ఒక్కో ఇటుక బట్టీలో 20 మంది వరకు కూలీలు ఇంచుమించు పనిచేస్తున్నారు. అందులో సగం మంది బాల కార్మికులే ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఇటుక బట్టీలలో, సిమెంట్ బ్రిక్స్ కేంద్రాలలో 14 సంవత్సరాల లోపు వయస్సున్న చిన్నారులతో పనులు చేయిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.ఇటుక బట్టీలలో పనిచేసేవారు ఎక్కువ శాతం మంది ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారే. గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన ఈ కూలీలకు కుటుంబ ఆదాయం సరిగా లేక పిల్లలను కూడా పనులకు పంపిస్తుంటారు. ఈ పరిస్థితిని కొందరు తమకు అనుకూలంగా మలుచుకుని పిల్లలతో పనులు చేయించుకుంటూ ఖర్చులు తగ్గించుకుంటున్నారు. తక్కువ వేతనంతో ఎక్కువ పనులు చేయించుకుంటూ చిన్నారుల బాల్యంతో ఆడుకుంటున్నారు.ఏదైనా పనిలో పిల్లలను నియమించడం బాల కార్మిక చట్టం 1986 ప్రకారం క్రిమినల్ నేరం. పిల్లలతో ప్రమాదకరమైన పనులు చేయించడాన్ని రాజ్యాంగంలోని 24 అధికరణం సైతం వ్యతిరేకించింది. అయినా ఇటుక బట్టీలు, పరిశ్రమలలో పిల్లలతో పనులు చేయిస్తున్నారు.ఇటుక బట్టీల్లో బాల కార్మికులు పనులు చేస్తున్న విషయం స్థానిక అధికారులకు తెలిసినా పట్టించుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు మామూలు మత్తులో జోగుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను గాలికి వదిలేసారని ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

మెకానిక్ షెడ్లు, హోటల్లోనూ వీరే..

రాజంపేట పట్టణంలో ఉన్నటువంటి మెకానిక్ షెడ్లలోనూ, హెూటళ్లల్లోనూ ఎక్కడ చూసినా వీరే దర్శనమిస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారులు యజమాలకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఫలితం శూన్యం. ఉదయం నుండి సాయంత్రం వరకు శక్తికి మించి పని చేయడం వల్ల బాల కార్మికులు అనారోగ్యానికి గురవు తున్నారు. కొంతమంది యజమానులు సంపాదన లక్ష్యంగా పెట్టుకొని వీరి చేత వెట్టి చాకిరి చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజ లు కోరుతున్నారు.

అవగాహన చర్యలు లేవు..

బాల కార్మిక వ్యవస్థ పిల్లల జీవితాలను సామాజిక పరిస్థితులు తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫల మవు తున్నారు.బాల కార్మిక నిషేధం, చట్టాల గురించి యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం అధికార యంత్రాంగం పై ఉంది.ఇప్పటికైనా బాలల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్థానిక అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.పోలీసుల సహకారంతో అన్ని మెకానిక్ షెడ్లను,ఇటుక బట్టీలను తనిఖీ చేసి వాటిలో పనిచేస్తున్న బాల కార్మికులకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

మృత్యువు జంక్షన్.. వైజంక్షన్.!

- స్వీయనియంత్రణే ప్రత్యామ్నాయం - బోయినపల్లి జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు
- మితిమీరిన వేగం. నిర్లక్ష్యం.. - తల్లిదండ్రులకు గర్భకోశాన్ని మిగిల్చుతున్న ప్రమాదాలు
- సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు - తీవ్ర ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు

విశాలాంధ్ర -రాజంపేట: జీవితమంటే లెక్క లేదు.. ప్రాణాలంటే భయం లేదు. ఏమవుతుంది లేనన్న నిర్లక్ష్యం.. చట్టాలపై చిన్న చూపు.. వెరసి ఒళ్ళు తెలియని వేగం.. ఫలితం ప్రాణాలు గాలిలో కలిసిపోవడం! భద్రతా ప్రమాణాలు పాటించాలన్న స్పృహ ఉండదు.. మన వేగం ప్రాణాంతకరం కాకూడదన్న ఆలోచన ఉండదు. ఎన్నో విజయాలను సొంతం చేసుకుని పూలదండలతో అభినందనలు అందుకోవలసిన వయసులో ఫోటోలకు దండలు పడుతున్నాయి. క్షేమంగా ఇంటికి రావాల్సిన వారు స్మశానానికి పయనమవుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే రాజంపేట మండల కేంద్రంలోని బోయినపల్లి బైపాస్ జాతీయ రహదారిలో ఉన్నటువంటి వై జంక్షన్ అని చెప్పడంలో సందేహం లేదు. రెండు రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం పాలయ్యారు. గతంలో కూడా ఈ రహదారిపై అత్యధికంగా యువకులే మృత్యువాత పడ్డారు. ఈ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సువిశాలమైన ఈ రహదారి రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. అతివేగం.. మద్యం మత్తు.. నిద్రమేమి.. నిర్లక్ష్యం తదితర కారణాలతో జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎందరో ప్రాణాలు కోల్పోతూ గర్భశోకాన్ని మిగులుస్తోంది. జిల్లాలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. ఫలితంగా అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.మరికొందరు విగత జీవులై పోతున్నారు. జిల్లాలో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాల్లో స్వయం కృతంతో కొందరు, ఇతరుల నిర్లక్ష్యం, అతివేగం,నిద్రమత్తు వంటి కారణాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖరీదైన వాహనాలు రై..రై మంటూ దూసుకెళుతూ.. చివరికి అది ప్రాణాలు మింగేసి గర్భశోకం మిగిలిస్తోంది. ఆరు గంటలు ప్రయాణం చేయాల్సిన దూరాన్ని కేవలం నాలుగు గంటల్లోనే చేరితే వచ్చే లాభం ఏమిటి! మద్యం మత్తులో ఒళ్ళు తెలియని వేగంతో జరిగే అనర్థానికి ఎవరు బాధ్యులు! వేగం ఎక్కడ అవసరం, ఎక్కడ అనవసరం అని విచక్షణ ఉండాలి. ప్రాణం తీసే వేగం, చూసేవారి నరాలు తెగిపోయే వేగం ఎన్నటికీ ప్రమాదకరమే. వేగం.. వెన్నంటి ఉండే శత్రువు.. ఇంకా చెప్పాలంటే వెంటాడే మృత్యువు. వేగం పెరిగిన కొద్దీ మృత్యువుకి దగ్గరవుతున్నట్లే, పగలైనా, రాత్రయినా ఎప్పుడు ప్రాణాంతకమే. వాహనం నడిపే వారికి, వాహనంలో ఉన్నవారికి, ప్రాణ సంకటమే. వాహనం నడిపేవాడు ఒక్కడు అజాగ్రత్తగా ఉంటే ఎన్నో ప్రాణాలకు మృత్యువు పొంచి ఉన్నట్టే. మరెందరికో గర్భశోకం గుమ్మం దాకా వచ్చినట్టే.వాహన వేగానికి మద్యం మత్తు తోడైనా, నిద్రలేమి జత కలిసినా, నిర్లక్ష్యం పేరుకుపోయినా.. మృత్యు తిష్ట వేసినట్లే! జాతీయ రహదారులపై ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో గువ్వల చెరువు ఘాట్, నందలూరు, ఊటుకూరు, బాకరాపేట, కడప తిరుపతి జాతీయ రహదారిపై ఇటీవల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

స్వీయ నియంత్రణే ప్రత్యామ్నాయం: రోడ్డు ప్రమాదాలు తగ్గాలన్నా.. మరణాల రేటు కుదించాలన్నా వేగా నియంత్రించుకోవడం మినహా మరో ప్రత్యామ్నయం లేదు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న.. వాహనదారుడు స్వీయ నియంత్రణ అవసరం.ఇది ఒకరు చెబితే వచ్చేది కాదు. ప్రాణాలతో చలగాటం ఎప్పటికీ ప్రమాదకరమే.దుర్ఘటన జరిగిపోయిన తర్వాత బాధపడితే లాభం లేదు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గుర్తుంచుకోవాలి.ఒక చిన్న తప్పు పెను ప్రమాదానికి దారితీస్తుంది.

మృతుల్లో యువకులే ఎక్కువ: జిల్లాలో రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం మితిమీరిన వేగం అని చెబుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో సగం మంది యువకులే ఉండడం గమనార్హం.వీరి మరణాలు తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుచుతోంది.

సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు: జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రవాణా శాఖ, పోలీసులు చేపడుతున్న చర్యలు సత్ఫలి తాలు ఇవ్వడం లేదని ప్రజల నుండి బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లైసెన్స్, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై, త్రిబుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనదారులపై ఫైన్‌లు వేస్తున్నారే తప్ప ప్రమాదం జరిగే ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టడం లేదనే అపవాదను మూట కట్టుకున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో బారికేడ్లు ఏర్పాటు చేస్తే కొంతవరకైనా ప్రమాదాలు తగ్గుతాయని ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అధినేత ఆశయాలే ఆయన లక్ష్యం..

- పార్టీ బలోపితానికి మలిశెట్టి కృషి ప్రశంసనీయం- ప్రజలకు అండగా నిరంతర సేవా కార్యక్రమాలు
- జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతం
- నియోజకవర్గంలో అన్నీ తానై నడిపిస్తున్న వైనం - ఎన్నికల నేపథ్యంలో తెర పైకి కొత్త ముఖాలు

విశాలాంధ్ర -రాజంపేట: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 2014లో జనసేన పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు పార్టీని నమ్ముకుని అహర్నిశలు శ్రమించి రాజంపేట నియోజకవర్గంలో జనసేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా పార్టీ తరఫున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి కష్టాలలోనూ, విపత్తుల సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి మలిశెట్టి వెంకటరమణ. పెనగలూరు మండలం, వెలగచర్ల కు చెందిన మలిశెట్టి వెంకటరమణ 2019 లో అసెంబ్లీ ఎన్నికలలో టిక్కెట్ ఆశించి దక్కకపోయినప్పటికీ నిరాశ చెందకుండా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, కార్యకర్తలను సమీకరించి ఏకతాటి పైకి తెచ్చి జనసేన భావజాలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే జనసేన పార్టీని రాజంపేట నియోజకవర్గంలో నిలబెట్టిన ఏకైక వ్యక్తి మలిశెట్టి అని చెప్పడంలో సందేహం లేదు.

పార్టీ తరఫున పలు సేవా కార్యక్రమాలు..

కరోనా విలయ తాండవం చేసి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన నేపథ్యంలో మలిశెట్టి వెంకటరమణ నియోజకవర్గస్థాయిలో పేద ప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ వారికి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక భరోసా కల్పించారు. జవాద్ తుఫాను కారణంగా అన్నమయ్య డ్యాం తెగిపోయి సర్వం కోల్పోయి చిన్నా భిన్నమైన ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల ప్రజలకు నిత్యవసర సరుకులను అందజేయడంతో పాటు వారికి వెన్నుదన్నుగా నిలిచారు. ఇళ్ళు కోల్పోయిన తొగురుపేటకు చెందిన శివారెడ్డి అనే వ్యక్తికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఒంటిమిట్ట కోదండ రాముడు బ్రహ్మోత్సవాలలోనూ, హత్యరాల శ్రీ త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలోనూ భక్తుల సౌకర్యార్థం అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టి మానవత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలో కష్టాలలో ఉన్న ప్రజలను గుర్తించి వారికి సాయం అందజేయడంలో ముందు వరుసలో నిలిచారు. అనేక సేవా కార్యక్రమాలు తన సొంత ఖర్చులతో చేపట్టి జనసేన పార్టీ ప్రతిష్ట ను నియోజకవర్గంలో నెలబెట్టిన నాయకులు మలిశెట్టి.

పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి..

నియోజకవర్గంలో పార్టీ బలువపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. పార్టీ కార్యాలయాన్ని వేదికగా చేసుకుని కార్యకర్తలను, అభిమానులను కలుపుకొని పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి చేరవేస్తూ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పవనన్న ప్రజా బాట కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గడపను పలకరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జనసేన పార్టీని ప్రజలకు చేరువ చేయడంలో తన వంతు కృషి చేస్తున్నారు.

ఎన్నికల నేపథ్యంలో తెరపైకి కొత్త ముఖాలు..

రాజంపేట నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరఫున 2019 లో అసెంబ్లీ స్థానానికి టికెట్ ఆశించి నిరాశకు గురయిన మలిశెట్టి వెంకటరమణ 2024 లోనైనా జనసేనాని తన సేవను గుర్తించకపోతారా అని ఎదురుచూస్తున్న తరుణంలో స్వప్రయోజనాలే పరమావధిగా భావించి ప్రయత్నిస్తున్న ఆశావహులకు టికెట్ కేటాయిస్తే మరోసారి నియోజకవర్గంలో పరాభవం చెందక తప్పదని పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు చర్చించుకుంటున్నారు. రానున్న ఎనిమిది నెలలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గం నుంచి కొత్త ముఖాలు అసెంబ్లీ స్థానానికి పోటీకి సిద్ధమంటూ ప్రచారాలకు పాల్పడుతున్నారు. ఏనాడూ ప్రజల ముఖం చూడని, పార్టీ కార్యక్రమాలలో పాల్గొనని వ్యక్తులు తమకు తాముగా జనసేన నాయకులుగా చలామణి అవుతూ ప్రచారాలకు పూనుకుంటున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీనే నమ్ముకుని నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం సొంత నిధులతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజలకు చేరువైన మలిశెట్టి వెంకటరమణకు అధిష్టానం ఈసారైనా అవకాశం ఇస్తుందా, టిక్కెట్ కేటాయించడంలో గతంలో లాగానే మళ్లీ తప్పటడుగు వేస్తుందా వేచి చూడాల్సిందే.